రాగం: మోహన

తాళం: ఆది

వలెనను వారిదె వైష్ణవము యిదె

వలపు దేనెవో వైష్ణవము

1. కోరిక లుడుగుచు గురి నిన్నిటిపై

వైరాగ్యమెపో వైష్ణవము

సారెకు గోపము జలమును దనలో

వారించుటవో వైష్ణవము

2. సుడిగొను దేహపు సుఖదుఃఖములో

వడి జొరనిదెపో వైష్ణవము

ముడివడి ఇంద్రియముల కింకరుడై

వడబడనిదెపో వైష్ణవము

3. వుదుటున దన సకలోపాయంబులు

వదలుటపో నిజ వైష్ణవము

యెదుటను శ్రీవేంకటేశ్వరు నామము

వదనము చేర్చుట వైష్ణవము